


గురువారం 21 ఆగస్టు 2025 పేజీలు : 10


## ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు వస్తారా





# గుంతల రోడ్డు ప్రయాణం నరకప్రాయం

-గుంతలమయంగా కన్సాన్ పల్లి - మర్వెల్లి ఆర్అండ్‌బీ రోడ్డు

-ఎడతెరపి లేని వర్షాలతో రోడ్డుపైన గుంతలు చెరువులను తలపిస్తున్నాయి

-తరుచూ చోటుచేసుకుంటున్న ప్రమాదాలు..పట్టించుకోని అధికారులు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి.



అల్లాదుర్గం. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తెగిన అల్లాదుర్గం లోని బట్టి కుంట చెరువును, అలాగే మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలోని నల్లకుంట పెద్ద చెరువును బుధవారం పరిశీలించారు. దెబ్బతిన్న బట్టి కుంట చెరువు ప్రాంతాన్ని, చూసి మరమ్మత్తు పనుల కోసం ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన చెరువు పనులు చేపట్టాలని ఆదేశించారు.

# నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్య



గురుకుల పాఠశాలలో శానిటేషన్ లోపాలపై కలెక్టర్ అసహనం, వెంటనే మెరుగుపరచాలని ఆదేశం. ఈపాస్ యంత్రాల ద్వారా యూరియా విక్రయించాలని ఆదేశం. నారాయణఖేడ్ డివిజన్, సంయుక్త మండలం కల్హే ర్ సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి బుధవారం సందర్శించారు.

# నవభారత నిర్మాత.. యువతకు స్ఫూర్తి ప్రదాత రాజీవ్ గాంధీ

-అందోల్-జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు

**అందోలు, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి):** నవభారత నిర్మాత, యువతకు స్ఫూర్తి ప్రదాత రాజీవ్ గాంధీ అని అందోల్-జోగిపేట మున్సిపాలిటీ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు రాజీవ్ గాంధీ జయంతి వేడుకల సందర్భంగా అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జోగిపేట పట్టణ పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందోల్ జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, పట్టణ పార్టీ బాధ్యులు డాకూరి వెంకటేశం లు ప్రసంగిస్తూ.. రాజీవ్ గాంధీ భారతావనికి చేసిన సేవలను స్మరించుకున్నారు. నవభారత నిర్మాత.. యువతకు స్ఫూర్తి ప్రదాత రాజీవ్ గాంధీ అని, ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలిపిన నేత. సాంకేతిక విప్లవానికి బీజం వేసిన నాయకుడు. కొత్త సంస్కరణలకు ఆద్యుడు. ఐటీని యువతకు పరిచయం చేసిన సాంకేతిక నిపుణుడు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జవహర్ రోజ్ గార్ యోజనను ప్రవేశపెట్టాడని, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమములో అందోల్



మండలం అధ్యక్షులు శివరాజ్, జోగిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ బాధ్యులు డాకూరి వెంకటేశం, మాజీ కౌన్సిలర్లు ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), డాకూరి శంకర్, కొర్రబోయిన నాగారాజ్, శరత్ బాబు, ఆత్మకమిటీ డైరెక్టర్ లు చిట్యాల మధు, తుడుం యాదయ్య, ఎండీ ఖాలేదు, మైనార్టీ నాయకులు గోహేర్ అలీ, అబ్బాస్, జీషన్, మోసీన్, చోటు, నాయకులు రాజశేకర్, రాంచందర్, పోచయ్య, లక్ష్మన్ ప్రసాద్, బైండ్ల నవీన్, ఇమ్రాన్, సోహియల్, అంజి, సల్మాన్, ముఖిమ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డు ప్రయాణం నరకప్రాయం

-గుంతలమయంగా కన్సాన్ పల్లి - మర్వెల్లి ఆర్అండ్బీ రోడ్డు

-ఎడతెరపి లేని వర్షాలతో రోడ్డుపైన గుంతలు చెరువులను తలపిస్తున్నాయి

-తరుచూ చోటుచేసుకుంటున్న ప్రమాదాలు..పట్టించుకోని అధికారులు

**అందోలు, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ పరిధిలోని కన్సాన్పల్లి-మర్వెల్లి ప్రధాన ఆర్అండ్బీ రోడ్డు అధ్వానంగా మారి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు మీదుగా వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఈ రోడ్డు మార్గంలో పది కిలో మీటర్ల మేర మరమ్మతులు చేపట్టేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో మరమ్మత్తులు జరగలేదు. ఇటీవల జాతీయ రహదారి 161 నుండి కన్సాన్పల్లి వరకు 2 కిలోమీటర్ల మేర మంత్రి దామోదర చొరవతో బీటీ రోడ్డు పూర్తయినది. కన్సాన్పల్లి-మర్వెల్లి రోడ్డు మార్గంలో 2కి.మీ మేర బీటీ రోడ్డు పూర్తయినా నాలుగు గ్రామాలను కలుపుతూ ఉన్న మరో 8 కి.మీ మేర రోడ్డు మోకాలు లోతు గుంతలతో అధ్వాన్నంగా ఉంది. ఈ విషయమై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు పలుమార్లు వినతులు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సోషల్ మీడియా వేదికగా ప్రజలు, యువకులు తమ అసహనాన్ని



వ్యక్తపరుస్తున్నారు. కానీ సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ఈ రోడ్డు నేటికీ మరమ్మతులు నోచుకోవడం లేదు. కన్సాన్ పల్లి నుండి మర్వెల్లి గ్రామ చౌరస్తా వరకు ఉన్న రోడ్డు మార్గంలో మోకాళ్లలోతు గుంతలు ఏర్పడ్డాయి. గత వారం రోజుల నుండి కురుస్తున్న వానలకు రోడ్డుపైన గుంతలు చెరువులను తలపిస్తున్నాయి. ఈ రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు. గుంతల రోడ్డుపై వాహనాలు అదుపుతప్పి నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్న వాహనచోదకులు తమ వాహనాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రిళ్లు ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పోవాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు.

# యూరియా కోసం రంగంపేటలో బారులు

**కొల్చారం( ప్రజాజ్యోతి) ఆగస్టు 20 :** గత వారం రోజుల నుండి కొల్చారం మండలంలో ఏ సహకార సంఘానికి ప్రైవేటు దుకాణాలకు యూరియా సరఫరా కాలేదు. బుధవారం రంగంపేట సహకార సంఘం ఒక లారీ



యూరియా వస్తుందనడంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున రైతులు తెల్లవారుజామున సహకార సంఘానికి యూరియా కోసం బారులు తీరారు. ఒక ఆధార్ కార్డుకు రెండు బస్తాలు యూరియా చొప్పున రైతులకు యూరియా పంపిణీ చేసినప్పటికీ కొంతమంది రైతులకు మాత్రమే యూరియా దొరికింది. దీంతో చాలామంది రైతులకు యూరియా దొరకలేదు. కొల్చారం మండల వ్యవసాయ అధికారి నిర్లక్ష్యం మూలంగానే మండలంలో యూరియా సరఫరా డిమాండ్ మేరకు జరగడం లేదని రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. రంగంపేట మండలంలో జిల్లాలోని అత్యధిక విస్తీర్ణంలో వరి, పత్తి పంటలు సాగు చేస్తారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు భూగర్భ జలాలు పెరగడంతో వరి పంటకు పత్తి పంటకు యూరియా మందు వేసే సమయం దాటిపోతుంది వెంటనే యూరియా సరఫరా కోరుతున్నారు. అయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## క్షేత్ర సందర్శనలు



**రాయికోడ్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** మండల వ్యవసాయ అధికారిని సారిక గారు ఖంజమల్పూర్ మరియు మాటూరు గ్రామాల్లోని అధిక వర్షాలకు నష్టపోయిన పంటల క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం నిన్నటి వరకు కురిసిన వర్షాలకు పత్తి, పెసర,మినుము,మిర్చి మరియు చెఱకు చేలల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండటం కారణంగా ఎరువులను పై పాటుగా వేయటం కంటే స్ప్రే రూపంలో పిచికారి చేయడం ద్వారా ఎరువును పంటకు వేయగలరు, ఎందుకనగా అధిక వర్షాల వలన నేలలో నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం మూలాన మొక్క ఎరువులను గ్రహించుకోలేదు కావున పై పాటగా పిచికారి చేయడం వలన ఎరువులను గ్రహించుకునే సామర్థ్యం పెరుగుతుంది.చేనులో నిలబడి ఉన్న నీటిని కాలువల ద్వారా తీసి 19:19:19 ను ఎకరాకు కేజీ చొప్పున పై పాటుగా పిచికారి చేసుకోగలరు.నానో యూరియా ను ఎకరానికి 500 ఎంఎల్ చొప్పున పిచికారి చేసుకోవాలి.మరియు ఎండు తెగులు సోకిన యెడల కాపర్ ఆక్సి క్లోరైడ్ ను లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాలి.ఇట్టి కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు శివ కుమార్,నిఖిల్,నవీన్ మరియు రమేష్ లు పాల్గొన్నారు

## రైతులకు సకాలంలో నీరు అందించాలి

: కలెక్టర్ పి.ప్రవీణ్య



**సిర్గాపూర్ ఆగస్టు 20(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) ప్రాజెక్టు కింద ఉన్న రైతులకు సకాలంలో రైతులకు నీళ్లు విడుదల చేయ్యాలని జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్య తో పాటు ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి కలిసి నల్లవాగు ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు నీటిమట్టం సాగు సౌకర్యాలు, పునరుద్దారణ పనుల పురోగతి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కుడి, ఎడమ కాలువల పనులను వేగవంతం చేయ్యాలని అధికారులను సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఖేడ్ నియోజకవర్గంలోని రహదారి వంతెనలను పరిశీలించారు. ఆర్.అండ్.బి రోడ్లకు రూ"42 కోట్లు నిధులు మంజూరు ఐనట్లు త్వరలోనే పనులు కూడా ప్రారంభిస్తారని అన్నారు. వర్షం నిలకడ ఐన తర్వాత మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డు మరమ్మతులు పనులు చేపడతారని అన్నారు. అధికారులు రైతులకు సకాలంలో నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నల్లవాగు రెసిడెన్షల్ బాయ్స్ హాస్టల్ లో విద్యార్థులతో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. కలెక్టర్ తో పాటు తహసీల్దార్ హేమంత్ కుమార్, ఇరిగేషన్ ఈఈ సుందర్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# గణేష్ మండపాలు సూచనలు ప్రకారం నడవాలి



ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయన విగ్రహాలను వాడరాదు,,,, అవసరం ఉన్న మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి,,,,, ప్రతి రాత్రి పగలు ఇద్దరు చొప్పున కావలి కాయాలి,,,,, హై సౌండ్ సిస్టం డీజే లకు అనుమతి లేదు,,,, జాతి మత లపై విద్వేష ప్రసంగాలు చేయరాదు,,,, నిమజ్జనాలు అధికారులు చూపిన ప్రాంతంలోనే చేయాలి,,,,, రసాయన విగ్రహాలతో నదులు చెరువులు కాలుష్యం చేయరాదు,,,, కరెంటు డైరెక్ట్ కనెక్షన్లతో ప్రమాదాలు,,,,, ట్రాన్స్కో వారి అనుమతితోనే కలెక్షన్లు తీసుకోవాలి,,,, రామాయణం మండల పట్టణ పరిధిలో సందేహాలుంటే పోలీసులకు ఫోన్ చేసి తెలుసుకోవాలి,,,, ఎస్సై రామాయంపేట ,,,, ప్రజా జ్యోతి రామయంపేట్,,,,, రామాయంపేట మండల మరియు మున్సిపాలిటీ పరిధిలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునేవారు నిర్వాహకులు ప్రభుత్వం మరియు పోలీసు వారు చేసిన సూచనలు ప్రకారం నడచు కోవాలని రామాయంపేట ఎస్సై బాలరాజు తెలిపారు ఈ సందర్భంగా వారు సూచించిన సూచన ప్రకారం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు రసాయనిక విగ్రహాలను ప్రతిష్ట చేయరాదని అన్నారు. మట్టి గణపతి లను ప్రతిష్టించాలని సూచించారు మంటపా లకు అక్రమంగా కరెంట్ కనెక్షన్లు తీసుకోరాదని అనుమతితో తీసుకోవాలని తెలిపాడు హై సౌండ్ సిస్టం కానీ డీజే లు కానీ వాడరాదని వాటిని నిషేధించడం జరిగిందన్నారు రోడ్లకు అడ్డంగా కాకుండా స్కూల్ బస్సులకు దారులు ఇవ్వాలన్నారు గణేష్ మండపాల వద్ద రాత్రి పగలు ఇద్దరిద్దరూ వాకులు కాపల ఉండాలని తెలిపారు గణేష్ మంట పాలల్లో ఆదేశించారు ఉన్న గణేష్ మంటపాలలో సీసీ కెమెరాలు చేపట్టాలని అన్నారు జాతి మత లపై విద్వేష సంఘాలు చేయవద్దన్నారు ప్రతి మండపని నిర్మాణానికి ఆన్లైన్లో పోలీస్ స్టేషన్ నుంచి అనుమతులు పొందాలన్నారు పోలీసులు నిర్ణయించిన చెరువుల ప్రాంతాల్లో మాత్రమే నిమజ్జన కార్యక్రమం చేపట్టాలన్నారు నదులను చెరులను కాలుష్యం చేయరాదన్నారు మంటపాల వద్ద చెత్త చెదారం లేకుండా ప్రతి శుభ్రంగా ఉండాలన్నారు. ఊరేగింపులకు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్కు అంతరాయం ఇబ్బందులు లేకుండా వాలింటాల్రను నియమించుకోవాలన్నారు. 24/7 ఎల్లప్పుడూ తక్షణ సాయం కోసం డయల్ 100 ఫోన్ చేయాలన్నారు. 8712657934 8712657892 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

# సీపీఎస్ రద్దు కై మహాధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులందరు పాల్గొనాలి

**పీఆర్ టీయూ మండల అధ్యక్షులు చంద్రమౌళి**




**మునిపల్లి ఆగస్టు 20 ప్రజాజ్యోతి:-** సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద పీఆర్ టీయూ ఉపాధ్యాయ సంఘం తలపెట్టిన మహాధర్నా కార్యక్రమంలో మునిపల్లి మండలం లోని ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు చంద్రమౌళి పిలుపునిచ్చారు.. మంగళవారం రోజున స్థానిక మునిపల్లి పాఠశాలలో మహాధర్నా కి సంబంధించిన గోడప త్రిక ని మండల విద్యాధికారి భీమ్ సింగ్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఆర్ టీయూ మండల నాయకులు మరియు ఇతర ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి సురేందర్ లు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రతని కాలరాస్తున్న సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరారు. ఈ సీపీఎస్ విధానం వలన గత ఇరవై సంవత్సరాలుగా అనేక మంది ఉపాధ్యాయుల యొక్క కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ముప్పై సంవత్సరాల పాటు ప్రభుత్వానికి సేవలందించి ఉద్యోగులకి పెన్షన్ సౌకర్యం తీసివేసి సీపీఎస్ విధానాన్ని అమలుపరచడం చాలా బాధాకరం అన్నారు.. ప్రస్తుతం రిటైర్ అవుతున్న సీపీఎస్ ఉద్యోగులకు వృద్ధాప్య పింఛను కంటే తక్కువ పెన్షన్ వస్తుందని ఉద్యోగుల యొక్క కష్టార్జితాన్ని షేర్ మార్కెట్ పాలుజేసి, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల కి పెన్షన్ వసతి తెసేయడాన్ని ఖండిస్తూ, ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సెప్టెంబర్ 1న పీఆర్ టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా జరిగే మహాధర్నాలో ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ మండల అధ్యక్షులు చంద్రమౌళి మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ ఇతర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వీరయ్య,అశోక్, తుల్జయ్య, చంద్రశేఖర్, యాదయ్య, కరుణాకర్ రెడ్డి, రవి, ప్రకాశం, మనోహర్ రెడ్డి శైలజ,శరణమ్మ, ఉమారాణి, సౌజన్య అనిల్, సిద్దేశ్వర్, వీరన్న, కిష్టయ్య శ్రీకాంత్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.

**23న చలో హైదరాబాద్**

**టీచర్లు పెద్దఎత్తున తరలిరావాలి**

**పిలుపునిచ్చిన యుయస్పిసీ**



**మెదక్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 20 :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసీ) ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు యుయస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు కొంగోటి యాదగిరి, వెంకట్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రావు పద్మా రావు లు పిలుపునిచ్చారు. జిల్లా నుంచి టీచర్లు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. బుధవారం మెదక్ లో వారు విలేకర్లతో మాట్లాడారు. మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందని విమర్శించారు. మేనిఫెస్టోలో పొందుపరచి ఎన్నికల హామీలను అమలు పరచడం లేదని ఆరోపించారు.నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని వారు డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయుల పెన్షనర్ల వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యాన్ని విడుదల చేయాలని ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ ,హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలన్నారు. డిఎడ్, బిఎడ్ అర్హతలున్న ప్రతి ఎస్జీటి లకు పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలన్నారు. టీచర్ల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికి మంత్రులు, ఆఫీసర్ల కమిటీలు వేసినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత నెలలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని యుఎస్పిసి నిర్ణయించిందన్నారు. గత నెల 23, 24, 25 తేదీల్లో తహసీల్దార్ల ద్వారా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి మెమోరాండాలు సమర్పించామని, రెండవ దశలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాలు అందజేశామని అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు.సమస్యలు పరిష్కరించడం లేనందున అనివార్యంగా ఈ నెల 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉపాద్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడంలో ఆర్ సి ఓ. పూర్తిగా విఫలం

**కల్హే ర్ 20. ఆగస్టు. ట(ప్రజా జ్యోతి.ఊ** ప్రిన్సిపాల్ ని తొలగించిన వెళ్ళిపోని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ వసతి గృహంలో విద్యార్థులు చర్మ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని నారాయణఖేడ్ లోని బీసీ గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా, భోజనం అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని బీజేపీ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ఏబీవీపీ నగర కార్యదర్శి శంకర్ అన్నారు. విద్యార్థులకు చర్మ వ్యాధులు వచ్చిన కూడా పాటించుకోకుండా విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తు,నకిలీ బిల్లులు పెట్టి బిల్లులు వసూళ్లు చేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పై కఠిన చర్యలు తీసుకోని నకిలీ బిల్లులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యార్థుల దగ్గర డబ్బులు తీసుకోని విద్యార్థులను కొడుతున్న పి. ఈ. టీ. పరశురామ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా మోదునిద్రలో ఉన్న ఆర్ సి ఓ. పై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని అన్నారు.




50మందికి పైగా చర్మ వ్యాధితో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని అన్నారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు అశోక్, భూంరాజ్, రామకృష్ణ, అంజి, విద్యార్థి నాయకులు విజయ్, గోవింద్, సిద్ధు, పండరి నాథ్, నాని, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్, అల్లిపూర్ రోడ్, సైడ్ డ్రమ్స్ తక్షణమే నిర్మించాలి

ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోరా

సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్

సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

**జహీరాబాద్, ఆగష్టు 20(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ, అల్లిపూర్ వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, తక్షణమే కొత్త రోడ్డు వేయాలని, సైడ్ డ్రెయిన్స్ నిర్మించాలని, విధి లైట్లు పడేలా చూడాలని సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఈ రోడ్డును కనీసం పట్టించుకున్న నాథుడు లేకపోవడం, అధికారు లు ప్రజాప్రతినిధులు ఈ రోడ్డున ఎందుకు పట్టించుకోవడం లేదో సమాధానం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోక పోవడం ఏంటని




ప్రశ్నించారు. సంతకాల సేకరించి అధికారులకు ప్రజాప్రతినిలకు వినతిపత్రం ఇస్తామని అయినా స్పందించ కుంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రజా సంఘాల నాయకులు నరేష్ కిరణ్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలి

కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వత్తాసు

సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్



**జహీరాబాద్,ఆగష్టు 20(ప్రజా జ్యోతి న్యూస్ )**కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయ కుండా, వేతనాలు పెంచకుండా కార్మికుల శ్రమను యాజమాన్యాలు, పారిశ్రామిక వేత్తలు దోచుకుంటుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని, వందల రేట్లు నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతూ ఉంటే పదుల రేట్లు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేతనాలు పెంచకపోవడం సరైన పద్ధతి కాదని, తక్షణమే కనీస వేతనం 26,000 నిర్ణయించి ఇవ్వాలని సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న కాంట్రాక్ట్ కార్మికుల క్యాంపెన్లో భాగంగా ఈరోజు పలు పరిశ్రమ లలో సర్వే నిర్వహించిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది మంది కార్మికులకు కాకుండా గుప్పెడు మంది పెట్టుబడుదారులకు పారిశ్రామికవేత్తలకు వత్తాసు పలుకుతూ కోట్లాదిమంది కార్మికుల కడుపు కొట్టడం సరైనది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 11సంవత్సరాలకు పైగా కనీస వేతనాల జీవోలను సవరించకుండా కార్మికు లను మోసం చేస్తున్నారని అన్నారు. తక్షణమే కనీస వేతనాల జీవోలను సవరించి కనీస వేతనం 26000 ఉండే రకంగా నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నారాయణ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు16 ఇండ్లు పాక్షికంగా ధ్వంసం



**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్టు 20** తూప్రాన్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గాను పెంకుటిల్లు కొన్ని ధ్వంసం కాగా మరికొన్ని పాక్షికంగా దెబ్బతినే ఇళ్లను మండలాధికారులు బుధవారం సందర్శించారు. ఇందులో భాగంగా బారు మాట్లాడుతూ కిష్టాపూర్, ఇమాంపూర్, ఘనపూర్, యావపూర్, గుండ్రెడ్డిపల్లి గ్రామాలలో ఈ నెల 16 నుండి 20 వరకు కురిసిన భారీ వర్షానికి మండలంలో సుమారుగా 16 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



జహీరాబాద్, ఆగస్టు 20(ప్రజా జ్యోతి న్యూస్) మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంగం మండలంలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఝరా సంఘంలోని ప్రధాన కూడలిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారత దేశానికి ఎనలేని సేవ చేశారని , ఆయన జీవితాన్ని దేశానికి అంకితం చేశారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున్, లియాఖత్ అలీ, పెంటయ్య, రాంపూర్ ప్రకాష్ రఘువేందర్ రుద్రయ్య స్వామి, రాజేందర్ సింగ్, మారుతి, అంబాజీ, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన సిడిపిఓ.



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 20** మండల పరిధిలోని రాయి లపూర్ గ్రామ, రైలాపూర్ తండా లో అంగన్వాడి కేంద్రాలను బుధవారం నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమ భార్గవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద కిచెన్ గార్డెన్ తో పాటు రికార్డులను పరిశీలించారు. కేంద్రాలంలోని పిల్లల ఎత్తు బరువు చూశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలన్నారు గర్భిణీలకు బాధితులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రికార్డు లు పెండింగ్లో ఉంచరాదన్నారు. చిన్నారులకు ఆటపాటలతో పాటు బోధన అందించాలన్నారు. కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో రైలాపూర్ సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మి అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి.



నల్ల కుంట బట్టి కుంట చెరువు కట్టలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**అల్లాదుర్గం ఆగస్టు 20 (ప్రజాజ్యోతి )** అల్లాదుర్గం. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తెగిన అల్లాదుర్గం లోని బట్టి కుంట చెరువును, అలాగే మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలోని నల్లకుంట పెద్ద చెరువును బుధవారం పరిశీలించారు. దెబ్బతిన్న బట్టి కుంట చెరువు ప్రాంతాన్ని, చూసి మరమ్మత్తు పనుల కోసం ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన చెరువు పనులు చేపట్టాలని ఆదేశించారు. వరద ప్రవాహానికి దెబ్బతిన్న అల్లాదుర్గం గ్రామానికి వెళ్లే రహదారిని వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే చిల్వర్ గ్రామం లోని పెద్ద చెరువును సందర్శించి భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువు కట్ట పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, ఎంపీడీవో ఆర్ ఐ సందీప్,ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ప్రస్తుతం మెదక్ జిల్లా ఎల్లో అలర్ట్ లో ఉంది

వరదల వల్ల దెబ్బతిన్న చెరువులు, రోడ్లల కు మరమ్మత్తులు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**అల్లాదుర్గం.. ఆగస్టు 20 ( ప్రజాజ్యోతి)** జిల్లాలో భారీ వర్షాల వల్ల వరద ప్రవాహ ఉధృతి వల్ల నష్టపోయిన వాటినీ తాత్కాలిక మరమ్మత్తులు దిశగా జిల్లా యంత్రాంగం సహాయక చర్యలో నిమగ్నమై ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం అల్లాదుర్గం మండలంలోని తెగిన కుంటలను, రోడ్లల ను సందర్శించి పరిశీలించారు . భారీ వర్షాలకు తెగిన అల్లాదుర్గం లోని బట్టి గుంట చెరువు ను అధికారులతో పరిశీలించారు. అలాగే మండల పరిధిలోని చిల్వర్ నల్లకుంట పెద్ద చెరువును పరిశీలించి దెబ్బతిన్న ప్రాంతాన్ని అధికారులతో చర్చించారు. సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారీ నుండి ప్రతి భారీ వర్షాలు కురిసాయని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. వర్షాల వరద నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంత ప్రదేశాలకు తరలించడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ గ్రామాల్లో రోడ్లు కోతలకు గురైన దగ్గర ఇసుక బస్తాలు సిద్ధం చేసుకుని అవసరమైన చోట ఉపయోగించుకుని రహదారులు పునరుద్ధరించాలని ఆదేశించారు. వరద నీరు ప్రభావంతో ప్రయాణించే రోడ్లపై ప్రజలను అప్రమత్తం చేసి ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని సూచించారు. భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ.

డిటిసి పరిసరాలు, బ్యారేక్స్ పరిశుభ్రంగా ఉండాలి..



రిఫ్రెష్మెంట్ కోర్స్ లో భాగంగా సిబ్బందికి శిక్షణను ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలి.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సంగారెడ్డి జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ ను బుధవారం ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించి, డిటిసి పరిసరాల శుభ్రత, బ్యారేక్స్, క్లాస్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్ పరిశుభ్రతను ఎస్పీ గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.టి.సి. ప్రిన్సిపాల్, డ్రిల్, లా- క్లాస్ ఇన్స్ట్రక్టర్స్ తో మాట్లాడుతూ డిటిసి పరిసరాలు, లా క్లాస్ రూమ్స్ పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. రిఫ్రెష్మెంట్ కోర్స్ లో భాగంగా శిక్షణకు వచ్చే జిల్లా సిబ్బందికి నాణ్యమైన శిక్షణను అందించే విధంగా ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది నూతన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, డ్రిల్ ఇన్స్ట్రక్టర్ లు రెగ్యులర్ పరేడ్, డ్రిల్స్ ప్రాక్టీస్ లో ఉండాలని అన్నారు. ఫిజికల్ ట్రైనింగ్, లా క్లాస్ లను సమర్ధవంతంగా నిర్వహిస్తూ సిబ్బందికి నాణ్యతతో కూడిన శిక్షణను అందించాలని ఎస్పీ సూచించారు. ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి డి.టి.సి.ప్రిన్సిపాల్ అదనపు.ఎస్పీ. శ్రీనివాస రావ్, వైస్.ప్రిన్సిపాల్, డియస్పి. సురేందర్ రెడ్డి, చీఫ్ డ్రిల్ ఇన్స్ట్రక్టర్ ఆర్.ఐ. శ్రీనివాస్, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్. ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు. గంజాయి. మాదగద్రవ్యాల రవాణా అవాంచిత ఫోన్ కాల్స్ రావడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన!


సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ మధుసూదన్ రెడ్డి.



**కల్హే ర్. 20. ఆగస్టు ప్రజా జ్యోతి** సంగా రెడ్డి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సంగారెడ్డి. . పారితోష్ పంకజ్ ఐ పీ.స్. ఆదేశాలతో గవర్నమెంట్ హై స్కూల్,కల్హే ర్ మండల కేంద్రం లో అవగాహన కార్యక్రమ నిర్వహించడం జరిగింది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మాదకద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి కో కాయిన్ నిషేధం గురించి ,బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాల గురించి మహిళలపై జరుగుతున్న నేరాల గురించి 100 డయల్ మరియు సి టీం 181 గురించి బాల్య వివాహాల గురించి మానవ అక్రమ రవాణా 1098 గురించి వివిధ అంశాలపైన అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో. ముఖ్య అతిథిగా ఎస్ ఐ. ఎస్ మధుసూదన్ రెడ్డి అండ్ స్కూల్ హెడ్ మాస్టర్,టీచర్స్ ,హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ ,సాయి దుర్గా ప్రసాద్ హాజరు కావడం జరిగింది

## సిర్గాపూర్ మండల స్థాయిలో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం

: ఎంఈవో




**సిర్గాపూర్ ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)** :సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎంఈవో నాగారం శ్రీనివాస్ బుధవారం ఉల్లాస్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ...మండలంలోని అందరని అక్షరాస్యులను చేయ్యాలనే ఆలోచనలో భాగంగా నవభారత్ సాక్షరతా కార్యక్రమం పేరుతో చదవడం రాయడం నేర్పబడుతుంది. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని వయోజనులను అక్షరాస్యులను చేయుట ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఎంఈవో నాగారం శ్రీనివాస్ అన్నారు. ఇందులో జీపీ పరిధిలోని ఒక ఉపాధ్యాయులు, స్వయం సహాయక బృంద సభ్యులు వివోఏలు కలిసి చదువు రాని వారిని గుర్తించి వారికి చదవడం, రాయడం నేర్పిస్తారని అన్నారు. వారికి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదో తరగతిలో అడ్మిషన్లు ఇప్పించి పదో తరగతి పరీక్షకు సన్నద్ధం చేస్తారన్నారు. తదుపరి ఇంటర్ మీడియట్ కు కూడా సిద్ధం చేస్తారని, దీని వలన అందరూ చదవడం, రాయడం నేర్చుకున్న వారుగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమం సిర్గాపూర్ జిల్లా పరిష్యత్ హై స్కూల్ నందు నిర్వహించడమైనది. అందరూ అంకిత భావంతో పనిచేసిన నాడే ఈ కార్యక్రమ లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి.సరిత ఏపీఎం ఇందిరా క్రాంతి పథకం, ఆర్పిలు శ్రీకాంత్ రెడ్డి, అనుముల గోపాల్ లు, సీఆర్పి లు శివ కుమార్, ప్రకాశ్ పాల్గొన్నారు.

# నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్య

## రైతులకు బయోమెట్రిక్ ద్వారా యూరియా విక్రయాలు

**కల్హే ర్/నారాయణఖేడ్. 20. ఆగస్టట ప్రజా జ్యోతిఊ** గురుకుల పాఠశాలలో శానిటేషన్ లోపాలపై కలెక్టర్ అసహనం, వెంటనే మెరుగుపరచాలని ఆదేశం. ఈపాస్ యంత్రాల ద్వారా యూరియా విక్రయించాలని ఆదేశం. నారాయణఖేడ్ డివిజన్, సంయుక్త మండలం కల్హే ర్ సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నీటి నిలువ సామర్థ్యం, ప్రాజెక్టుకు వస్తున్న ఇన్ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు కుడి ,ఎడమ కాలువల ద్వారా ఎంత విస్తీర్ణంలో పంటలు సాగు వివరాలు నీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్కు వివరించారు. ప్రాజెక్టు ద్వారా కుడి కాలువ కింద 4080, ఎడమకాల ద్వారా ఎడమకాల ద్వారా 1980 ఎకరాలకు సాగునీరు అందుతుందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ప్రాజెక్టు కుడి కాలువ ఎడమ కాలువలలో జరుగుతున్న పూడికతీత చెట్ల తొలగింపు పనులకు జెసిబిలను ఉపయోగించి త్వరగా పూర్తీ అయ్యేలా చూడాలని ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. చెరువులు నిండిన పరిస్థితుల్లో ప్రజలు చెరువుల వద్దకు వెళ్లకుండా, ముఖ్యంగా చెరువు కట్ట దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. త్వరలో మండలంలోని అప్రోచ్ రోడ్లో నిర్మాణం, మరమ్మత్తు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎఫ్ డి ఆర్ నిధులతో మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ప్రతిపాదన సిద్ధం చేయాలని ఈ సందర్భంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకట సాయి ఫర్టిలైజర్స్ దుకాణంలో ఎరువుల విక్రయాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియాను పంట సాగుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ టీం ద్వారా యూరియా అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా విక్రయ పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఈపాస్ యంత్రాలను ఉపయోగించి బయోమెట్రిక్ తీసుకొని రైతులకు యూరియా ఇతర ఎరువులు సరఫరా చేయాలని ఈ సందర్భంగా యజమాని కి కలెక్టర్



సూచించారు. ఈసందర్భంగా ఎరువుల దుకాణం లో స్టాక్ రిజిస్టర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నల్ల వాగు రెసిడెన్షియల్ పాఠశాల సందర్శించిన కలెక్టర్ సిర్గాపూర్ మండల పరిధిలో భాగంగా కలెక్టర్ పి ప్రావిణ్య నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లు నల్ల వాగు లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో శానిటేషన్ పరిస్థితి పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి మెరుగుపరచాలని పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం నాణ్యమైన విద్యను రెసిడెన్షియల్ పాఠశాలలో అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో డైనింగ్ హాలు కిచెన్ షెడ్డు స్టోర్ రూమ్ లోని తరగతి గదులను పరిశీలించారు. శానిటేషన్ సమస్య వల్ల అనేక రకాల సమస్యలు అవకాశం ఉన్నందున శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి పరిస్థితిని మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. అంటువ్యాధులు విష జ్వరాలు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ముందుగా సానిటేషన్ సమస్యను మెరుగు పరచాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందికి సూచించారు.. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఇరిగేషన్ డివిజన్ ఈ ఈ సుందర్ ,డి ఈ పవన్ కుమార్, సిర్గాపూర్ తాసిల్దార్ హేమంత్ కుమార్,,రెవెన్యూ శాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు ,ఇరిగేషన్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా అందరికీ అందుబాటులో వుండే విధంగా పటిష్ట చర్యలు

## కలెక్టర్ రాహుల్ రాజ్

900 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో వుంది

ఇంకో 1500 మెట్రిక్ టన్నుల యూరియా 10 రోజుల్లో రానుంది

అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేసి సహకరించాలి

రైతులకు కావలసిన యూరియా మండలాల్లో అందుబాటులో ఉంది

రైతులు సమన్వయం పాటించాలి

ఎరువుల విక్రయాలను సక్రమంగా నిర్వహించాలి

రిజిస్టర్ లు అప్డేట్ ఉండాలి

నిరంతర పర్యవేక్షణ ముఖ్యం

యూరియా నిల్వల పైన సమాచారం ఇవ్వాలి

ఎరువుల పట్ల రైతులు ఆందోళన చెందరాదు



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేకుండా అధికారులు ప్రతీ రోజూ క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం టేక్మాల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని , పాపన్నపేట మండలం లక్ష్మీ నగర్ గ్రామంలోని ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. విక్రయ దారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు. ఎరువుల రైతులతో మాట్లాడారు. కేవలం యూరియానే కాకుండా నత్రజని ఆధారిత కాంప్లెక్స్ ఎరువులను, నానో యూరియాను కూడా వాడవలసిందిగా సూచించారు. ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు తెలియజేశారు. కొద్దిమంది కావాలని వదంతులు సృష్టించడం ద్వారా రైతులు సెప్టెంబర్ లో కొనవలసిన యూరియా కూడా ఇప్పుడే కొనడానికి షాపులు దగ్గర రావడంతో రద్దీ పెరుగుతుందని అలానే వదంతులు నమ్మవద్దని వచ్చే పది రోజుల్లో ఇంకా 1500 మెట్రిక్ టన్నుల యూరియా మన జిల్లాకు రావడానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని తెలిపారు. సెప్టెంబర్ లో కూడా మన అవసరానికి తగ్గట్టు 4000 మెట్రిక్ టన్నుల యూరియా వ్యవసాయ శాఖ నుండి మన జిల్లాకు తప్పకుండా పంపడం జరుగుతుందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ తెలిపారని కలెక్టర్ చెప్పారు. యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా రెండు రోజులకోసారి వస్తుందని వారి విస్తీర్ణాన్ని బట్టి మళ్ళీ తీసుకోవచ్చు అని కలెక్టర్ రైతులకు తెలియజేశారు. ప్రతి రైతు అవసరాలను బట్టి కొనుగోలు చేయాలన్నారు. ఒకే షాప్ దగ్గర క్రౌడ్ కాకుండా రైతులు ఇబ్బంది పడకుండా యూరియా కొనుగోలు చేసుకునేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాగే సాగు కి సరిపడా యూరియా అమ్మకం పూర్తి అయ్యే వరకు వ్యవసాయ, స్పెషల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఏ మండలంలో ఎంత స్టాక్ ఉందనే సమాచారం రైతులకు తెలపాలన్నారు ఎవరికైన ఇబ్బంది కలిగితే మండల వ్యవసాయ అధికారి లేదా విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో

# పారిశుద్ధ్యంపై సమీక్ష సమావేశం



**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** చిన్నశంకరంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దామోదర్ బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా చూసేందుకు మురుగునీటి నిల్వలను నివారించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంటే అంటు రోగాలు రావని సూచించారు. వర్షాకాలంలో ఇంటిముందు గుంతలలో నీరును నిల్వ ఉంచకూడదని, చెత్తాచెదారం లేకుండా ఇంటి పరిసరాల చుట్టూ చూసుకోవాల్సిన బాధ్యత కుటుంబాలపై ఉందని, నీటిని కాచి వడపోసిన నీరును తాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి సింధు, ఏపీవో రాజ్ కుమార్, ఎంపీఓ గిరిజారాణి పాల్గొన్నారు.

# నీట మునిగిన పల్లె ప్రకృతి వనం





-గ్రామం నడిబొడ్డున నిరుపయోగంగా ఉన్న డంప్ యార్డ్

-గత ప్రభుత్వ పాలకుల తప్పిదాలకు నిదర్శనం

-గ్రామంలో ప్రతిరోజూ సేకరించే చెత్తంతా చెరువులో డంపింగ్

-నీటి కాలుష్యంతో చేపల పెంపకం కష్టం అంటున్న ముదిరాజ్ మత్స్యకారులు





**అందోలు, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి):**ఁగత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండుకున్నాయి. వర్షాలకు చెరువులు నిండడం సహజమే అయినా ఇది గత ప్రభుత్వ పాలకులకు పట్టని విషయం. అసహజ రీతిలో చెరువుల్లో, కుంటల్లో పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు చేసి గత ప్రభుత్వ పాలకులు చేతులు దులుపుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి బిల్లులు రాబట్టుకోవడమే యావగా గత ప్రభుత్వంలో పనులు జరిగాయి. చేపట్టిన పనులతో లాభనష్టాలు గుర్తెరుగకుండా పనులను చేశారు. అందోల్ మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామ శివారులోని కొత్తకుంట చెరువు శిఖంలో పల్లె ప్రకృతి వనం నిర్మించారు. ఈ సంవత్సరం భారీ వర్షాలు కురవడంతో కొత్తకుంట చెరువు నిండు కుడలా మారింది. చెరువు శిఖం లో దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం పూర్తిగా నీట మునిగింది. గ్రామంలో రూ. 2. 5 లక్షల వ్యయంతో నిర్మించిన డంపు యార్డ్ తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి, సేంద్రియ ఎరువును తయారు చేసేందుకు ఏర్పాటు చేయగా అటువంటి ప్రయత్నమేదీ జరగకుండా నిరుపయోగంగానే ఉంది. రాజుల పైసలు రాళ్లపాలు అన్న నానుడిని ప్రతిబింబించేలా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పనులు జరిగాయని, ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి కానీ, ఇలా లక్ష్యాలను నీరుగార్చే విధంగా పనులు జరిపించడం దూరదృష్టి లేకపోవడమే అని విమర్శిస్తున్నారు. అనువైన ప్రాంతాలను గుర్తించి దంపు యార్డు, పల్లె ప్రకృతి వనం లను ఏర్పాటు చేసి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడేది కాదని గ్రామస్తులు వాపోతున్నారు. చేపల పెంపకం చేపట్టేదెట్లా - ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈశ్వర్ ముదిరాజ్ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవడం చేత చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారాయని చేపల పెంపకం చేపట్టడానికి అనువుగా ఉంటుందని ఆశిస్తుంటే.. పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామం నుండి సేకరిస్తున్న తడి చెత్త- పొడి చెత్త ను ట్రాక్టర్ లో తీసుకువెళ్లి గ్రామ శివారులో ఉన్న కొత్త కుంట చెరువు లో డంప్ చేస్తూ ఉన్నారు. చెత్త చెదారం ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషిత నీటిలో చేపల పెంపకం చేపడితే నష్టపోతామని, నీటిలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తిని చేపలు చనిపోతాయని గతంలో అధికారులతో మొరపెట్టుకున్నా వినిపించుకోలేదని అన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొత్త కుంట చెరువు నిండుకుండలా మారి చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువు అంతా పరుచుకున్నాయని, చేపల పెంపకానికి ఈ రకమైన వాతావరణం అనువైనది కాదని, అధికారులు చర్యలు తీసుకుని గ్రామం నుండి సేకరిస్తున్న చెత్త చెరువులో కాకుండా మరోచోట డంప్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

**పేషంట్లతో మాట్లాడి వైద్యసేవలపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్**



**కల్వ్ ర్/ నారాయణఖేడ్ ఆగస్టు 20.ట ప్రజా జ్యోతి ఈ** ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచన ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , వైద్యులకు సూచించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి మరియు మాతా-శిశు సంరక్షణ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఔట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ వార్డు, లేబర్ రూమ్, మాతా-శిశు సంరక్షణ విభాగం, ఫార్మసీ, ల్యాబ్, డయాలసిస్ సెంటర్, జనరేటర్ విభాగాలను సమీక్షించారు. ఉద్యోగుల హాజరు రిజిస్టర్, మెడిసిన్ స్టాక్, రోగులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పేషంట్లతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యసేవల స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వానాకాలంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి. అవసరమైన మందులు, రక్తపరీక్ష కిట్లు, తగినంత సిబ్బంది అందుబాటులో ఉండాలి. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా డి.సి.హెచ్ అధికారి ఆసుపత్రిలో 50 పడకల అదనపు వార్డు అవసరం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ సంబంధిత ప్రపోజల్ పంపాలని సూచించారు. ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయం జనరేటర్‌లో సాంకేతిక లోపాలు లేకుండా ముందుగానే సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం డయాలసిస్ సెంటర్‌ను కూడా పరిశీలించి, అందులోని సదుపాయాల స్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, రెవెన్యూ అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా వేదశ్రీకి డాక్టరేట్ పట్టా ప్రధానం.



**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో విద్యనభ్యసించిన వేదశ్రీకి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి జరిగిన 84వ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ మరియూ ఇస్రో చైర్ పర్సన్ వి.నారాయణన్ డాక్టరేట్ డిగ్రీ లను ప్రధానం చేసారు. వేదశ్రీ కి అరుంకమల్ ఔర్ మంగళేష్ దబ్రాల్ కే కావ్య కా సామాజిక్ అధ్యాయన్ అనే హిందీ కావ్యము లో ఈ డాక్టరేట్ లభించింది. ఈ డాక్టర్ పట్టా ప్రధానం వేదశ్రీకి రావడంతో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీలత, మాజీ ఎంపీటీసీ ఉప్పలపు శివకుమార్, యువజన సంఘాల నాయకులు ప్రవీణ్ కుమార్ లు అభినందించారు

## ఉద్యోగులలో ఎందుకు ఆందోళన?

**ం పరిష్కారం ప్రభుత్వం యెట్లా పరిష్కరిస్తుంది.**

**ంసిపిఎస్ ఉద్యోగుల బతుకులు నడిరోడ్డున**

**ంపాత పెన్షన్ పునర్దరన చేయాలి**



**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** కొత్త పెన్షన్ విధానం మీద ఉద్యోగులు తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని జనవరి 2004 కేంద్రం, సెప్టెంబర్ 2004 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తర్వాత ఉద్యోగంలోనికి వచ్చిన ఉద్యోగులు తమ ఉద్యోగ విరమణ తర్వాత వచ్చే పెన్షన్ చూసిన తర్వాత వారి హృదయం చలించిపోతుంది. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ఈ జనవరి లో పదవి విరమణ చెందిన ఉపాధ్యాయుడు కిషన్ గారికి (దాదాపు 20 సంవత్సరాలు సర్వీసు) రాబోయే పెన్షన్ 4500, వాచ్మెన్ కోడూరి చంద్రయ్య కు పదవి విరమణ తర్వాత వచ్చే పెన్షన్ 1367 కూడా లేదన్నారు . ఉమ్మడి నల్లగొండ జిల్లా కు చెందిన దొంతరబోయిన దైవదినం కు వస్తున్న పెన్షన్ 1124, భద్రాద్రి జిల్లా కు చెందిన పదవి విరమణ చెందిన ఎంపీడీవో వరప్రసాద్ కూడా 4600 వరకు రావొచ్చు. నిర్మల్ కు చెందిన దివ్యాంగ ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి కి వచ్చే పెన్షన్ 800 రూపాయలు. సంతోష్ రెడ్డి ఉద్యోగంలోకి రాకుండా వుండి వుంటే ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ కన్న తక్కువ అంతే కాదు అన్ని ప్రభుత్వ సౌకర్యాలను వారి కుటుంబ నష్ట పోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా,అన్ని రాష్ట్రాల ఉద్యోగులు చనిపోయిన మరియు పదవి విరమణ చేసిన ఉద్యోగుల పరిస్థితి గమనించి పోరాట బాట పట్టారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల ఆందోళనను గుర్తించి రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్, జార?ండ్, పంజాబ్ మరియు హిమాచల్ ప్రదేశ్ లో ఉద్యోగులకు పాత పెన్షన్ పునర్దుంచాలి ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు వస్తారా

**మాజీమంత్రి, ఎమ్మెల్యేహరీష్ రావు**

**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 20** కాళేశ్వరం ప్రాజెక్టు కూలితే రంగనాయక సాగర్ కు గోదావరి జిల్లాలు ఎలా వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డికి మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ విసిరారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని రంగనాయక సాగర్ ప్రాజెక్టును ఆయన బుధవారం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడో ఒకచోట ఒక పిల్లర్ కూలితే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిందని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గ్లోబల్ ప్రచారాలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రంగనాయక సాగర్ ఒక భాగమని ఈ ప్రాజెక్టులో వస్తున్న నీటిని చూసి కాంగ్రెస్ వాళ్లు కళ్ళు తెరవాలన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. వరద నీరు సముద్రంలో వృధాగా పోతున్న రేవంత్ రెడ్డి చూసి చూడనట్లుగా వివరించడం దారుణం అన్నారు. ఎల్లంపల్లి వద్ద ఐదు లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా పోతుంది అన్నారు. మోటార్లను ఆన్ చేస్తే ప్రాజెక్టులు నిండుతాయని దీంతో యాసంగి పంటకు అవసరపడే నీళ్లు లభిస్తుందన్నారు. హైదరాబాద్ మూసి నదికి గోదావరి జలాలు తీసుకొస్తానని చెబుతున్న రేవంత్ రెడ్డి ఆ జలాలను ఎక్కడినుండి తీసుకొస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాళేశ్వరం పై బురద రాజకీయాలు మాని సముద్రంలో వృధాగా పోతున్న ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలన్నారు గోదావరి పరి వాహక ప్రాంతాల్లో



ఇంకా 213 టీఎంసీల నీళ్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రాజెక్టులపై రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనతో రాష్ట్ర ప్రజలు ఆగమాగం అవుతున్నారన్నారు. ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు ఎవరైనా సరే బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. చర్చకు వస్తే ప్రాజెక్టుల కట్టలపైనే కూర్చొని చర్చించుకుందాం అని సూచించారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మాని వెంటనే మోటార్లను ఆన్ చేసి ప్రాజెక్టులన్నీ నింపాలని డిమాండ్ చేశారు హరీష్ రావు వెంట రాష్ట్ర నాయకులు రాధాకృష్ణశర్మ మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం

**పట్టణ 11వ వార్డు ఇన్చార్జ్ పూదరి స్రవంతి వరప్రసాద్ గౌడ్**

**ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి**

**హుస్నాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం నిలుస్తుందని పట్టణ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూదరి స్రవంతి వరప్రసాద్ గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డ్ లో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రాణ త్యాగం చేసిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రజా పాలన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు. అనంతరం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా



గ్రంథాలయం చైర్మన్ కేడ లింగమూర్తి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు, పున్న లావణ్య సది, కాంగ్రెస్ నాయకులు హసన్, బూరుగు కృష్ణస్వామి, పిల్లి తిరుపతి, కేశవైన రమేష్, పూదరి శ్రీనివాస్ గౌడ్, వెన్న రాజు , పచ్చిమట్ల ప్రకాష్ గౌడ్, గడిపే రాజేశ్వర్, పరకాల లింగమూర్తి, బోనగిరి రజిత, దండి లక్ష్మి , కమలమ్మ, నాయిని రజిత , బాలయ్య, గడిపే రాజయ్య, బత్తుల రవీందర్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ ను తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి





**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 20 :** ఇటీవల బెజ్జంకి మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ బి.భాగ్యలక్ష్మి బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంను తనిఖీ చేశారు. హాస్టల్ లోని విద్యార్థులకు గల వసతి సౌకర్యాలు, ఆహార సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ కడవేర్గు ప్రవీణ్, ఎంపిఓ మంజుల, హాస్టల్ వార్డెన్ మధుసూదన్, పంచాయితీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలుగు పారుతున్న శివ్వంపేట పెద్ద చెరువు


**ఆనందం వ్యక్తం చేసిన రైతులు,గ్రామస్తులు,,,,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 20:** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రమైన శివ్వంపేట లో గల పెద్ద చెరువు పూర్తిగా నిండి అలుగు పారుతున్న సందర్భంగా శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,వారాల గణేష్ ఆధ్వర్యంలో గ్రామం నుండి భారీ జన సందోహంతో,డప్పుల చప్పులతో గంగమ్మ తెప్పను ఊరేగింపుగా తీసుకెళ్లి,వేద పండితుల చేత పూజలు చేయించి గంగమ్మ తల్లికి సమర్పించారు,ఈ సందర్భంగా గ్రామస్తులు,రైతులు మాట్లాడుతూ చెరువు నిండి అలుగు పారుతుండడం సంతోషంగా ఉందని, అందుకే గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పిఎన్జి యువసేన సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 21గురువారం రోజున నేరుగా ప్రయాణికుల సమస్యలపై ముఖాముఖి

**డిపో మేనేజర్ . మల్లేశం**



**కల్హే ర్. 20.ఆగస్టు. ఒప్రజా జ్యోతిఊ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఉన్న ఏకైక బస్సు డిపో ప్రయాణికులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు ఉదయం10-30 నుంచి 11-30 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రయాణికుల సమస్యల గురించి చర్చించాలని. డిఎం తెలిపారు. ఫోన్ నెంబర్ 9959223170కు. ప్రయాణికుల సమస్యల గురించి చర్చించాలని మాట్లాడాలని తెలిపార

## పెన్షన్ విద్రోహ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**విజయవంతం చేయాలని మండలం పిఆర్టియు అధ్యక్షుడు నాగేశ్వరరావు పిలుపు**



**హుస్నాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా బుధవారం జడ్పీ హై స్కూల్ కట్కూర్ లో అక్కన్నపేట మండలం పిఆర్టియు టీఎస్ అధ్యక్షులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ ఇందిరా పార్క్ లో సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ మహా ధర్నా ను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి గూగుల్ వద్దు మల్లేశం, మహిళ ఉపాధ్యక్షురాలు వసంత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి






సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి
హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండల
అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

**హుస్నాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపైన ఆయా మండల అధికారులు, ఆర్డీవో రామ్మూర్తి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖలో ఏంజిఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి సెంటర్స్ పనులు మొదలు పెట్టినవి పూర్తి చెయ్యాలని, మిగతా పనులు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే కట్టడానికి స్థలం లేక జిపి, అంగన్వాడి భవనాలకు కట్టలేకపోతున్నామని అధికారులు తెలిపాగా ఎంపీడీవో, తహసీల్దార్ ఫీల్డ్ ఎంక్వైరీ చెయ్యాలన్నారు. అలాగే పిఎచ్సి, సబ్ సెంటర్ లు నిర్మాణం, మేజర్, మైనర్ రిపేర్లు సైతం వేగంగా పూర్తి చేయాలన్నారు. కోహెడ నుండి సముద్రాల పూర్తి కావచ్చిందని 15 రోజుల్లో అర్ అండ్ బి శాఖ అధికారులు పూర్తి చెయ్యాలన్నారు. జిఎస్బి, రెడ్ మిక్స్, బిటి, కల్వర్టు పనులు, అంతక్కపేట నుండి కొత్తకొండ రోడ్ సైతం వేగం పెంచాలని తెలిపారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి 4 వరసల రోడ్ పనులకు ఇంజనీర్ అధికారులు టోకెన్ రేజ్ చెయ్యాలని అన్నారు. ఎలక్ట్రికల్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు ఇవ్వగానే పనులు మొదలు పెట్టాలని తెలిపారు. ఎలక్ట్రిసిటీ స్తంభాలు, చెట్లు తొలగించడంలో టెండర్ ప్రాసెస్ పూర్తి చేసి మొదలు పెట్టాలని తెలిపారు. నేషనల్ హైవే పనుల్లో పోతారం, పందిల్ల, జిల్లెల గడ్డ, సముద్రాల, బస్వాపూర్ గ్రామాల వద్ద సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చెయ్యాలని తెలిపారు. హుస్నాబాద్ టౌన్ లో 4 వరసల రోడ్ పనులు దాదాపు పూర్తి కావచ్చిందని మిగతా ప్రదేశాల్లో ఫారెస్ట్ ల్యాండ్ క్లియరెన్స్ లో వేగం పెంచాలని రోడ్ పనులు పూర్తి చెయ్యాలని తెలిపారు. మిషన్ భగీరథ మండలాల్లో తాగు నీరు అందించే పనులు సైతం చేపట్టిన పనులు పూర్తి చెయ్యాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ మున్సిపల్ లో సిసి రోడ్స్, డ్రైనేజీ, పనులు, పందిల్ల నుండి ఎల్లమ్మ చెరువు వరకు బిటి రోడ్ నిర్మాణం, రీడింగ్ రూమ్, కమ్యూనిటీ హాల్, ఇతరత్ర పనులలో వేగం పెంచాలన్నారు. ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులు, బతుకమ్మ ఘాట్ ను బతుకమ్మ పండుగ వరకు పూర్తి చెయ్యాలని మిగిలిన పనులు నిర్ణిత కాల వ్యవధిలోపు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండలాల్లో చెరువులను ఎల్లపుడు మానిటర్ చెయ్యాలి కట్ట నాణ్యత చెక్ చెయ్యాలని నీటిపారుదల శాఖ అధికారులకు తెలిపారు. కొత్తగా నిర్మించే ఆసుపత్రి భవనం ప్లాన్ ను పక్కా ప్రణాళికతో నిర్మాణం జరగాలని ఇంజినీరింగ్ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ అయిన లబ్ధిదారులు వేగంగా నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఆయా స్థాయిలో ఏఈ హౌసింగ్ విసిట్ చేసి పేమెంట్ త్వరగా వచ్చేలా చూడాలని తెలిపారు. నిర్మాణం సుముఖంగా లేని వారి నుండి లేటర్ తీసుకుని పేరు తొలగించాలి. పిఎంఎవై యాప్ లో శాంక్షన్ అయిన వాటిని అప్లోడింగ్ ప్రక్రియ సైతం పూర్తి చెయ్యాలనీ ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వనమహోత్సవ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు సిఏ బ్లాక్ ప్రాంతాల్లో ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చెయ్యాలి. విఐపి ప్లాంటేషన్, ఇతర మొక్కలను ఎల్లపుడు మానిటర్ చెయ్యాలని తెలిపారు. విద్యా సంస్థలు, రోడ్ వెంబడి, హెల్త్ సెంటర్ లలో మొక్కలు లక్ష్యం ప్రకారం పూర్తి చెయ్యాలి. వనమహోత్సవము లో బాగంగా రోడ్ కు ఇరువైపుల చెట్లు నాటే కార్యక్రమం ఆయా శాఖల అధికారులు సైతం వేగం పెంచాలని మున్సిపల్ లో వనమహోత్సవం టార్గెట్ సైతం పూర్తి చెయ్యాలన్నారు. రోడ్ వెంబడి రావి, మర్రి, వేప లాంటి చెట్లు పెంచాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి కాగానే తులసి, మునగ, జామ, కరువే పాకు, నిమ్మ చెట్లు పంపిణీ చెయ్యాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల సంబంధించి విద్యార్థులకు హాస్టల్ వసతి గురించి బాయ్స్, గర్ల్స్ కు గవర్నమెంట్ హాస్టల్ అందించే ప్రక్రియ గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**రాయపోల్ /దౌల్తాబాద్,ఆగస్టు 20( ప్రజా జ్యోతి):** దౌల్తాబాద్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా బ్యాగరి శంభులింగం,అధ్యక్షునిగా లింగాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుని అబ్బాగౌని భాస్కర్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా గణేష్ పంచమి, కోశాధికారిగా ముద్రకొల్ల యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా కావేటి కుమార్ బాబు,పోతుగంటి దుర్గారెడ్డి, తుమ్మల లాలు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజారెడ్డి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అందరినీ కలుపుకొని నడుస్తున్నాని అన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చిన్నకోడూరు కి రైలు కూత..

**సిద్దిపేట - సిరిసిల్ల రైల్వే లైన్ 10కిలోమీటర్ల ట్రాయిల్ రన్ సక్సెస్**

**ట్రాయిల్ రన్ విజయవంతం పై సంతోషం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు..**





**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 20** గత ప్రభుత్వం లోనే సిద్దిపేట కు రైలు కళ నెరవేరిందని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే సిద్దిపేట కొత్త పల్లి రైల్వే లైన్ కు రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని నిధులు ఇచ్చామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు.. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో సిద్దిపేట రైలు ను ప్రారంభించి సిద్దిపేట ప్రజలు రైలు కళ నెరవేర్చామని చెప్పారు.. సిద్దిపేట నుండి సిరిసిల్ల కు వెళ్లే రైల్వే లైన్ పనులు చకచక జరుగుతున్నాయని, అందులో భాగంగా నేడు చిన్నకోడూరు రైల్వే లైన్ లో 10కిలోమీటర్లు ట్రాయిల్ రన్ జరగడం విజవంతం కావడం సంతోషమని, రాబోయే కొద్దీ రోజుల్లో చిన్నకోడూరు లో రైలు కూత కుయనుందని హరీష్ రావు అన్నారు.. చిన్న కోడూరు లో రైల్వే స్టేషన్ ఏర్పాటు కు కేంద్ర మంత్రి కి ప్రతిపదనలు కూడా పంపామని చెప్పారు.. కొద్దీ రోజుల్లో రైల్వే స్టేషన్ కూడా రాబోతుందన్నారు.. రైలు రావడంతో గ్రామ ప్రజలు ఆసక్తిగా చూసినారు

## శ్రీ సీతారామ కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

**సీతారాముల కళ్యాణం జరిపించిన మ్యాకల చంద్రకళ కనకయ్య ముదిరాజ్ దంపతులు**

**ఘనంగా పునర్వసు నక్షత్రం పూజలు**



**మర్కూక్ ఆగస్టు 20(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ హరి పంతులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు, బిఆర్ఎస్ బి సి సెల్ మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ దంపతులు శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ శ్రీ సీతారామచంద్ర మూర్తి అనుగ్రహం ఉండాలని, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతుందని, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, చక్కగా రాములోరి కళ్యాణం నిర్వహించిన మ్యాకల కనకయ్య ముదిరాజ్ దంపతులకు దేవదేవతల అనుగ్రహం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి , మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నకోడూరు కి రైలు కూత..




– సిద్దిపేట – సిరిసిల్ల రైల్వే లైన్ 10కిలోమీటర్ల ట్రయిల్ రన్ సక్సెస్

– ట్రయిల్ రన్ విజయవంతం పై సంతోషం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు..



**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 20** గత ప్రభుత్వం లోనే సిద్దిపేట కు రైలు కళ నెరవేరిందని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే సిద్దిపేట కొత్త పల్లి రైల్వే లైన్ కు రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని నిధులు ఇచ్చామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు అన్నారు.. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో సిద్దిపేట రైలు ను ప్రారంభించి సిద్దిపేట ప్రజలు రైలు కళ నెరవేర్చమని చెప్పారు.. సిద్దిపేట నుండి సిరిసిల్ల కు వెళ్లే రైల్వే లైన్ పనులు చకచక జరుగుతున్నాయని, అందులో భాగంగా నేడు చిన్నకోడూరు రైల్వే లైన్ లో 10కిలోమీటర్లు ట్రాయిల్ రన్ జరగడం విజవంతం కావడం సంతోషమని, రాబోయే కొద్దీ రోజుల్లో చిన్నకోడూరు లో రైలు కూత కుయనుందని హరీష్ రావు అన్నారు.. చిన్న కోడూరు లో రైల్వే స్టేషన్ ఏర్పాటు కు కేంద్ర మంత్రి కి ప్రతిపదనలు కూడా చెప్పారు.. కొద్దీ రోజుల్లో రైల్వే స్టేషన్ కూడా రాబోతుందన్నారు.. రైలు రావడంతో గ్రామ ప్రజలు ఆసక్తిగా చూసినారు

# ఉల్లస్ పై ఉపాధ్యాయులకు వివోఏ లకు శిక్షణ

– ఉమ్మడి మెదక్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి



**రాయపోల్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి :** రాయపోల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉల్లాసపై బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించాము వారిని అక్షరాస్యులుగా చేసేందుకు వాలంటరీ టీచర్లను కూడా గుర్తించడం జరిగింది. 23వ తారీకు నాడు వాలంటరీ టీచర్ల కు గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సెప్టెంబర్ 8 తారీకు నాడు ఉల్లాస్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నాము. ఈ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 2030 వరకు భారతదేశంలో 100 అక్షరాస్యత సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, సిఆర్పి మండలంలో ఉన్న పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడు, మండలంలోని వివోఏలు పాల్గొనడం జరిగింది.

# దేశం కోసం ఎంతో సేవ చేసినా గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ

సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి



**హుస్నాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** దేశం కోసం ఎంతో సేవ చేసినా గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి కీర్తిశేషులు రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబం అన్నారు. భారతదేశంలో గుండుసూది కూడా తయారు కాని దేశం ఎన్నో మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు, రహదారులు నిర్మాణం చేపట్టి దేశాన్ని ముందు వరసలో తీసుకొచ్చిన నాయకులు రాజీవ్ గాంధీ కుటుంబ నాయకులు అని చెప్పక తప్పదన్నారు. ఇందిరా గాంధీ 20 సూత్రాల పథకాలతో పేద బడుగు బలహీన వర్గాలకు దగ్గరై ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం, ప్రభుత్వ భూములను పేద ప్రజలకు పంచిన ఘనత ఇందిరాగాంధీ కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. దేశానికి కంప్యూటర్ టెక్నాలజీని తీసుకొచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం గురించి ఈ తరం యువతకు తెలివాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలో మొక్కలు నాటారు. రానున్న రోజుల్లో ప్రతి మండలంలో రాజీవ్ గాంధీ విగ్రహాలు పెట్టే విధంగా ఎమ్మెల్యే, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 2 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధనవంతులు తినే బియ్యం పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలో పేదింటికల నెరవేరేలా ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తున్న ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి పూర్ణం ప్రభాకర్ కు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ రవీందర్, వల్లపు రాజు, పున్న లావణ్య సది, కాంగ్రెస్ నాయకులు హసన్, బూరుగు కృష్ణస్వామి, పిల్లి తిరుపతి, కేశవైన రమేష్, పూదరి శ్రీనివాస్ గౌడ్, వెన్న రాజు , పచ్చిమట్ల ప్రకాష్ గౌడ్, గడిపే రాజేశ్వర్, ఆరకాల లింగమూర్తి, బోనగిరి రజిత, దండి లక్ష్మి , కమలమ్మ, నాయిని రజిత , బాలయ్య, గడిపే బాలు, సావుల రాజయ్య, బత్తుల రవీందర్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యే రాకతో బీఆర్ఎస్ కార్యకర్తల్లో జోష్



**చేర్యాల ఆగస్టు20(ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు కాలికి గాయం అయ్యి చికిత్స తీసుకుని దాదాపుగా మూడు నెలల విశ్రాంతి తీసుకున్న అనంతరం మొదటిసారిగా నియోజకవర్గన్ని సందర్శించడానికి వచ్చిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి చేర్యాల,మద్దూరు, కొమురవెల్లి,ధూళిమిట్ట మండలాల బీఆర్ఎస్ శ్రేణులు రాజీవ్ రహదారి కొమురవెల్లి కమాన్ దగ్గర బాణా సంచాలు పేల్చుతూ ఘనస్వాగతం పలికారు.మొదటగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మల్లికార్జున స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు,శేష వస్త్రాలు, ఆశీర్వచనం అందజేశారు.అనంతరం చేర్యాల పట్టణంలోని రేణుక గార్డెన్లో కార్యకర్తలతో సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ అందరి ప్రార్థనల వల్ల,దేవుని ఆశీర్వాదాల వల్ల నేను త్వరగా కోలుకునేలా చేశాయని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా సస్యశ్యామలంగా ఉండేదని,రిజర్వాయర్ల నుండి ప్రతి గ్రామాల్లోని చెరువులను నింపి రైతులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. ఎక్కడ చూసినా లక్షల ఎకరాల ఆయకట్ట కింద రైతులు పంట పండించుకునేవారు.కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల పట్ల శాపంగా మారింది అని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సిన రోజులు వస్తాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గత మా ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కావాల్సిన అవసరం లేకుండా సమకూర్చామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ చూసినా యూరియా కోసం రైతులు లైన్లో నిల్చునే పరిస్థితిని తీసుకొచ్చిందని తెలిపారు.ఇప్పటికైనా యూరియా సమస్యను తీర్చి రైతుల కళ్లలో ఆనందం నింపాలని తెలిపారు.ఈ సమావేశానికి నాలుగు మండలాల బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ :** ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా.. ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి, డిస్ట్రిక్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని, 39 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నుంచి 62 శాతం ఆదాయం వస్తుందని తెలియజేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇబ్బందులు ఉండకూడదనే అన్ని సదుపాయాలతో ఆఫీసులు నిర్మిస్తున్నామని